తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
13 నవంబర్ 2025
పేజీలు : 08
Follow :



# నిధులు మంజూరైనా.. హైటెన్షన్ రోడ్డుకు మోక్షమెప్పుడు!?

## ప్రాణాలు ప్రమాదంలో... టెండర్ ప్రక్రియ పేరుతో జీహెచ్ఎంసీ ఆలస్యం

### కనీసం మట్టితో అయినా గుంతలు పూడ్చాలని ఆవేదన

**అల్వాల్, నవంబర్ 12 (జనంసాక్షి):**
అల్వాల్–మచ్చుబొల్లారం మధ్య ఉన్న హైటెన్షన్ రోడ్ ఇప్పుడు రవాణాకు కాదు, రిస్క్‌కే మారింది. రోడ్డు గుంతలతో నిండిపోవడం తో వాహనదారులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణి స్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా పరిస్థితి మరింత దారుణంగా మారగా, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

నిధులు మంజూరు అయినా.. పనులు మాత్రం మోక్షం పొందలేదు

ఇటీవల కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ రూ. 4. 5 కోట్ల నిధులతో హైటెన్షన్ రోడ్ అభివృద్ధి పనులు రెడ్డి ఎంక్లేవ్ నుండి వి బి ఆర్ గార్డెన్ వరకు పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అయితే రోడ్డు మీద మాత్రం మార్పు ఏదీ కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “నిధులు శాంక్షన్ అయ్యాయని చెబుతున్నారు కానీ ఒక్క ఇంచు రోడ్డు కూడా మారలేదు” అని స్థానికులు మండిపడుతున్నారు.

**టెండర్‌లో ఉంది’... అంతే సమాధానం**

అల్వాల్ హిల్స్, కాలనీ వాసులు జీహెచ్ఎంసీ యాప్ ద్వారా పలుమార్లు ఫిర్యాదులు నమోదు చేశారు. “ప్రతి సారి అధికారులు ఒకే సమాధానం ఇస్తున్నారు ‘టెండర్ ప్రక్రియలో ఉంది’. ఇదే మాట ఇప్పుడు విసుగుగా మారింది” అని కాలనీ వాసులు అంటున్నారు.గుంతల్లో వాహనాలు జారిపడి ప్రమాదాలురోడ్డంతా గుంతలతో నిండిపోయి వర్షాల తర్వాత నీరు నిలిచి ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడుతున్నారు. “రోడ్ పేరు ‘హైటెన్షన్’ అయినా, ప్రయాణం మాత్రం ‘హై టెన్షన్’ లా మారింది” అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. పనులు ఆలస్యం అవుతున్నా కనీసం మట్టితో అయినా గుంతలు పూడ్చండి, ఇలాగే వదిలేస్తే ప్రాణాలు పోతాయి,” అని నివాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కార్పొరేటర్ స్పందన :**

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మద్దతుతో చేసిన కృషి ఫలంగా హైటెన్షన్ రోడ్ అభివృద్ధికి రూ. 4. 5 కోట్లు నిధులు స్టాండింగ్ కమిటీ ఆమోదం పొందాయి. టెండర్ ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తెలిపారు.







# వీఎన్ఆర్ విజెత్‌లో కేర్ గివింగ్‌పై రిటర్నింగ్ మదర్స్ కాన్ఫరెన్స్ 2025

- 180 మంది నిపుణులు పాల్గొన్న రెండు రోజుల సదస్సు
- ప్రపంచ బ్యాంకు, ఐఇఇఇ నుంచి ముఖ్య అతిథులు
- వర్క్‌ఫోర్స్ సవాళ్లు.. పరిష్కారాలు చర్చ
- విపార్ నెట్‌వర్క్‌తో శిక్షణ లేకుండా రీఎంట్రీ

**నిజాంపేట్ నవంబర్ 12 (జనం సాక్షి) :**
కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని విజ్ఞాన జ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (విఎన్ఆర్ విజెత్ ) లో బుధవారం కేర్ కేర్ గివింగ్ పై రిటర్నింగ్ మదర్స్ కాన్ఫరెన్స్ 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రపంచ బ్యాంకు సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ తనుశ్రీ బౌమిక్, ఐ ఇఇఇ రీజియన్ డైరెక్టర్ జపాన్ లోని చిబా యూనివర్సిటీ ఆఫ్ కామర్స్ డిప్యూటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ తకాకో హషీమెటో తో డాక్టర్ పద్మ సాయి యార్లగడ్డ తో పాటు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుదీర్ఘ వివిధ ప్రాంతాల నుంచి 180 పైగా సమానమైన కెరీర్ గల పునరాగమనం కోసం నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కేరిగివింగ్ విరామాల తరువాత లక్ష్యంతో సమానత తో తిరిగి పనిలో చేరేందుకు సహకరించేందుకు అత్యవసరం వర్క్బ వర్క్ ఫోర్స్ సవాళ్లను పరిష్కరించేందుకు ఐ ట్రిబుల్ ఈ రిటర్నింగ్ మదర్స్ కాన్ఫరెన్స్( ఆర్ ఎం సి) 2025 అకాడమీ పరిశ్రమ అభివృద్ధి రంగాల నుంచి 180 మంది పైగా నిపుణులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో సమగ్ర పునరేకికరణ కోసం ఆలోచనలు పరిష్కారం పంచుకునే ప్రపంచ వేదిక గ నిలిచింది అని తెలిపారు. అలాగే వరల్డ్ బ్యాంకు ,ప్రియోనిక్స్, జెనెసిస్నైట్ వంటి సంస్థలు వారి సంస్థల నుంచి నిపుణులను నియమించేందుకు ముందుకొచ్చారని, రిటర్నింగ్ మదర్స్ కాన్ఫరెన్స్ ఉద్దేశానికి మరింత బలం చేకూర్చిందని తెలిపారు. రిటర్నింగ్ మదర్స్ ప్రోగ్రాం వైపర్ నెట్వర్క్ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలు శిక్షణ లేకుండా తిరిగి చేరగల వాతావరనాలను సృష్టించడం మా లక్ష్యంగా పేర్కొన్నారు. ట్రాన్సిషన్లు ఎప్పుడు సులభతరం గరికపాటి అవి సర్దుబాటు వ్యవస్థలు సమానమైన మనస్తత్వంతో ఉంటే నాయకత్వానికి లాంచ్ ప్యాడ్లుగా మారవచ్చు. రిటర్న్ షిప్ అనేది మినహాయింపు కాకుండా సాధారణ ఏంటి మార్గంగా మారాలని తెలిపారు.



# పరిశోధనా పద్ధతులపై ఓయూలో

## పదిరోజుల కార్యశాల ప్రారంభం



**ఓయూ నవంబర్ 12 (జనంసాక్షి):** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ – సదరన్ రీజినల్ సెంటర్ సహకారంతో, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) భూగోళశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ స్కాలర్స్ కోసం పరిశోధన పద్ధతుల శిక్షణ' అనే పేరుతో పది రోజుల ఇంటెన్సివ్ కోర్సును విజయవంతంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక, పాండిచ్చేరి, తమిళనాడు వంటి వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 30 మంది పరిశోధక విద్యార్థులకు అత్యాధునిక పరిశోధన పద్ధతులపై శిక్షణ ఇవ్వబడు తుంది. ఈ శిక్షణ ప్రాంతీయ పట్టణ పర్యావరణ అధ్యయన కేంద్రంలో జరుగుతోంది.

# ప్రిన్సిపల్స్, డీన్స్, డైరెక్టర్స్, విభాగాధిపతులతో వీసీ భేటీ



**ఓయూ నవంబర్ 12 (జనంసాక్షి):** ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమగ్ర ప్రగతి ప్రణాళికను రూపొందించే లక్ష్యంతో, ఉపకులపతి ఆచార్య ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ప్రిన్సిపల్స్, డీన్స్, డైరెక్టర్స్, విభాగాధిపతులతో సమావేశమయ్యారు. పరిపాలనా భవనంలోని సెనెట్ హాల్లో అకడమిక్ అడ్మినిస్ట్రేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు, అకడమిక్ ఎక్సలెన్స్, పరిశోధనాభివృద్ధి, మౌళిక వసతుల కల్పన, నూతన ఆవిష్కరణలు విజయవంతంగా అమలు చేయబడ్డాయని తెలిపారు. ఈ సమావేశం విశ్వవిద్యాలయ భవిష్యత్ ప్రణాళికపై దృష్టి సారించింది.

# ఉప్పల్ : ఎలక్ట్రిక్ బస్సులతో లాభాలు..!




**ఉప్పల్ నవంబర్ 12 (జనంసాక్షి):** ఉప్పల్ డిపోకు చెందిన మెట్రో ఎక్స్ ప్రెస్ డీజిల్ ఇంజన్ ను తొలగించి, కన్వర్షన్ కిట్ ద్వారా ఎలక్ట్రిక్ బస్సుగా మార్చి నడి పిస్తున్నారు. ఉప్పల్ క్రాస్ రోడ్డు నుండి మెహదీపట్నం మధ్యలో ఈ బస్సు తిరుగుతుండగా, ఏడా దికి రూ. 10 లక్షలకు పైగా ఆర్థిక ప్రయోజనం కలుగు తున్నట్లు అధికారులు తెలిపారు. నూతన ఎలక్ట్రిక్ బస్సుల ఆదాయం కూడా పెరుగుతున్నట్లు వివరించారు.

# యువ నాయకుడి ఔదార్యం

## విద్యార్థుల బోర్డు పరీక్షల ఫీజు చెల్లింపు

**కేశంపేట, నవంబర్ 12(జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు పాలాది శ్రీనివాస్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 89 మంది విద్యార్థుల బోర్డు పరీక్షల ఫీజు 13 వేల రూపాయలను ఎంఈఓ చంద్రశేఖర్ కు అందజేశాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణతను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. శ్రీనివాస్ అందిస్తున్న సహకారం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

- ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి
- కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు



**ఉప్పల్ నవంబర్ 12 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరామణపురం లో విస్తృతంగా పర్యటించారు. శ్రీరామణపురం కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ ,డిఈ సాయి తరుణ్ గారితో కలిసి పరిశీలించారు.రామంతాపూర్ శ్రీరమణ పురం,చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో శ్రీరామణపురం కాలనీ అధ్యక్షులు రాములు , రాఘవేందర్, లుకాస్, పోలిశెట్టి సుధాకర్, జానీ,బాల ,బాబురావు ,సల్లా ప్రభాకర్ రెడ్డి, రత్నారెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,సత్తి రెడ్డి ,పూస శ్రీనివాస్ ,లుధు రెడ్డి,హనుమంత రెడ్డి, సందీప్ భాస్కర్ ,సంతోష్ ,పాండు ,సురేష్ ,ఆనంద్ ,కృష్ణ ,రాజు సాయి బాబా,టీ నవీన్ కుమార్ ,బాలస్వామి జార్జ్ ,వినయ్, సోమశేఖర్ రెడ్డి, డేవిడ్ ,వినోద్, సాయి,,లింగం, సాయి బాబా,యాదయ్య కృష్ణ స్వామి వెంకటరెడ్డి లింగస్వామి హరిప్రసాద్ రామకృష్ణ జయపాల్ రెడ్డి వినోద్ ఆరోగ్యమ్మ, లక్ష్మి మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బొంగునూరి కిషోర్ రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు

**నిజాంపేట్ నవంబర్ 12 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొంగు నూరి కిషోర్ రెడ్డిని రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు డి రాములు ఆధ్వర్యంలో బుధవారం బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర అధ్యక్షులు .డి రాములు మాట్లాడుతూ గండి మైసమ్మ చౌరస్తా వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం గతం నుంచి ప్రతిపాదన ఆ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చి చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఇందారపు ఎల్లయ్య . ఉపాధ్యక్షులు ఆంధ్ర రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద శ్రీనివాస్, దుండిగల్ మండల అధ్యక్షులు కావాలి మల్లేష్, ప్రచార కార్యదర్శి కట్ట దాసు, దుండిగల్ అధ్యక్షులు బిక్షపతి, డిపోచంపల్లి బీసీ విభాగం బోయిని కృష్ణ యాదవ్ గండి మైసమ్మ, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.



# డిసెంబర్ 26న సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**రాజేంద్రనగర్,నవంబర్ 12 (జనంసాక్షి):** రాజేంద్రనగర్‌లోని సిపిఐ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశం ఎంఏ రియాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానగంటి పర్వతాలు, జిల్లా మాజీ కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మండల గ్రామ స్థాయి కార్యకర్తలు ఇప్పటినుండే కార్యాచరణ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల బలోపేతం, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు కన్య నర్సింహారెడ్డి, యాదగిరి, మల్లేష్, నరగిరి, యాదయ్య, సామి, మన్నె ప్రభు, శంకరయ్య, బాబురావు, జి.సత్యం, కాజామియా, రాజు, నాయక్ పాల్గొన్నారు.



# బీసీల ఆక్రోష సభను విజయవంతం చేయండి



**కేశంపేట, నవంబర్ 12 (జనంసాక్షి) :** 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో ఈ నెల 15వ తేదీ నిర్వహించబోయే బీసీల ఆక్రోష సభను విజయవంతం చేయాలని బీసీ ఎస్టీ ఎస్సీ జేఏసీ మండల నాయకులు రమేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆక్రోష సభకు సంబంధించిన కరపత్రాన్ని జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. సాధన సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ విశారదన్ మహరాజ్, జస్టిస్ ఈశ్వరయ్య, చిరంజీవులు, బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించే ఆక్రోష సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు రాములు , వడ్డెర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ మహారాజ్, జేఏసీ నాయకులు రమేష్, రవి, మల్లేష్, శ్రీకాంత్, కృష్ణ శివ, విష్ణు, నరసింహా, కృష్ణ పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో పొంగుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



**నిజాంపేట్ నవంబర్ 12(జనంసాక్షి):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల రాజీవ్ గృహకల్ప లో 53,54 బ్లాక్‌ల దగ్గర పొంగుతున్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప లో 53,54 బ్లాక్ ల దగ్గర పొంగుతున్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని నూతనంగా డ్రైనేజీ పైప్లైన్ వేసి లింకు ఇవ్వకుండా వదలడం వల్ల 53,54 బ్లాక్ దగ్గర డ్రైనేజీ లీకేజ్ అయ్యి మూసినదిగా మారింది. డ్రైనేజీ పొంగడంతో దుర్వాసనతోటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కొత్తగా డ్రైనేజీ లైన్ వేసిన కాంట్రాక్టర్ సరిగా వేయకపోవడం వల్లనే ఈ సమస్య ఏర్పడిందని అన్నారు, డ్రైనేజీ లీకేజ్ తోటి రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ లీకేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. రాజీవ్ గృహకల్పలో ఉన్న స్థానిక సమస్యల్ని ప్రభుత్వ అధికారులు సందర్శించి ఎక్కడెక్కడ ఏమేం సమస్యలు ఉన్నాయో తెలుసుకొని పరిష్కరించగలరని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి.స్వామి, తిరుపతి పాల్గొన్నారు.

# ఢిల్లీ కారు పేలుడు ప్రభావం

## హైదరాబాద్‌లో హై అలర్ట్

### అల్వాల్‌లో నాకాబందీ, రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు



**అల్వాల్, నవంబర్ 12(జనంసాక్షి):** ఢిల్లీలో జరిగిన కారు పేలుడు ఘటన నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో హై అలర్ట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి. నగరంలోని రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు ప్రారంభించాయి. వాహనాలను ఆపి నిశితంగా పరిశీలి స్తున్నారు. అల్వాల్ పోలీసు వర్గాలు సున్నితమైన ప్రాంతాల్లో నాకాబందీ ఏర్పాటు చేసి నిఘా మరింత బలపరిచాయని వెల్లడించాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు బొంగునూరీ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నిజాంపేట్ నవంబర్ 12 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవం దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బొంగునూరీ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు డి.పోచంపల్లి లోని ఆయన కార్యాలయం వద్ద బుధవార ఘనంగా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో,తరలివచ్చి తమ అభిమాన నాయకునికి భారీ కేకులు కట్ చేసి అభిమానులు నాయకులు కార్యకర్తల మధ్య తో కోలాహలంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బి.మహేష్, వై.ఉమా మహేశ్వర్, సమీర్ తేజ,అరవింద్, వెంకట్, నరేష్, కరీం, హరీష్, హరిదాస్, నూర్, రషీద్ ఖాన్, అజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియాఅకాడమీకి జాతీయ స్థాయి గుర్తింపు



- **ఆధునిక విద్యా విధానంతో టాప్ 3లో హైదరాబాద్ కు చోటు**

**ఖైరతాబాద్, నవంబర్ 12 (జనంసాక్షి) :** నగరంలో ప్రముఖ అంతర్జాతీయ పాఠశాల ప్రీమియా అకాడ మీ, విద్యార్థి అభివృద్ధి రంగంలో దేశంలోని అగ్రగా మి విద్యాసంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిందని ప్రీమియా అకాడమీ ఫౌండర్, ఎండీ మేనేజింగ్ డైరెక్టర్ సింధూరి రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఎడ్యూకేషన్ వరల్డ్(ఈవీ) ఇండియా స్కూల్స్ ర్యాంకింగ్స్- 2025-26లో 'విద్యార్థి నాయ కత్వం, నైపుణ్యాభివృద్ధి' విభాగంలో విశిష్ట ర్యాంకు లు సాధించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 4వ స్థానంతో పాటు తెలంగాణ, హైదరాబాద్‌లో టాప్ 3లో చోటు దక్కించుకున్నట్లు తెలిపారు. ప్రీమియా అకాడమీ ప్రిన్సిపాల్ తృప్తి రావు మాట్లాడుతూ ఈ అవార్డు తమ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమిష్టి కృషికి లభించిన గౌరవం అని పేర్కొన్నారు.

# సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ

- **ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**



**శంకర్ పల్లి నవంబర్ 12 (జనంసాక్షి):** ధర్మాల పేరుతో చట్టాలను, రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులకు దిగుతామంటే చూస్తూ ఊరుకోమని, రాజ్యాంగానికి చట్టాలకు లోబడే వ్యవహరించాలి తప్ప చట్టాన్ని అతిక్రమించి సీజే పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను,గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శంకర్ పల్లి మండలంలోని దొంతన్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్, మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు. దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని..? ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే, మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు. విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో ఢిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం, దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన ఆస్తిత్వాన్ని,ఆత్మ గౌరవాన్ని,న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో ఢిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ల రామచందర్, ఎమ్మార్పీఎస్ మండల మండల ప్రధాన కార్యదర్శి అండూరి ప్రశాంత్, మాదిగ,జన్వాడ గ్రామ అధ్యక్షులు లింగం, సాయి మాదిగ,టంగాటూర్ గ్రామ అధ్యక్షులు సంపత్ మాదిగ,కొండకల్ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత



**యాచారం, నవంబర్ 12 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కలలు నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నంది వనపర్తిలో పదిమంది లబ్ధిదారులకు నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. మంజూరైన ప్రొసీడింగులను లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. గూడు లేని పేదలకు గూడు నిర్మించి ఇచ్చేలా పేదవారికి సొంత ఇల్లు ఉండేలా కాంగ్రెస్ మహత్తరమైన ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎదురు చూశారని కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశల్ని నెరవేర్చడానికి సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఇందుకు నిదర్శనం గా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగిరెడ్డి, నర్రే శ్రీశైలం, ముచర్ల యాదగిరి, బండి అలెగ్జాండర్, గోరటి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

## నార్సింగ్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**రాజేంద్రనగర్, నవంబర్ 12 (జనంసాక్షి):** నార్సింగ్ సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలో ధరంకార్ యాదిలాల్ గురుస్వామి ఇంట్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం బాగ్ రాజు ఉస్తాద్ గురుస్వామి, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, కె. వినోద్ కుమార్, మాజీ ఎంపీటీసీ సాయిరాం ముది రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య
- నంది వనపర్తి చింతపట్ల గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**యాచారం, నవంబర్ 12 (జనంసాక్షి):** రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని డిసిసిబి చైర్మన్ కొత్త కురువ సత్తయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి చింతపట్ల గ్రామాల్లో వారంతా ముఖ్య అతిథులుగా పాల్గొని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రారంభించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుం దని రైతులు పండించిన పంట విషయంలో ఏ ఒక్కరు ఆందో ళన చెందవద్దని చెప్పారు. రైతులు అనవసరంగా దళారుల్ని నమ్మి మోస పోవద్దని చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 23 89 బి గ్రేడ్ ధాన్యా నికి 23 69 లభించనున్నట్లు చెప్పారు. రైతులు తగు పండిం చిన పం టలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించే మద్దతు ధర పొందాలని చెప్పారు. రైతులకు మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు సదుపాయం కల్పించడమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉద్దేశం అన్నారు. రైతులు తమ పంటలు నేరుగా విక్రయిం చుకొని అవకాశం కలగడం ద్వారా మధ్యవర్తులు లేకుండా లాభం పొందాలని వారంతా చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నరసింహ ఎంపీడీవో రాధా రాణి వ్యవసా యాధికారి రవినాథ్ ఏవో సంతోష్ ఏటీఎం రవీందర్ డ్వాక్రా మహిళలు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు నరే శ్రీశైలం పాల్గొన్నారు.

## రెజెన్సీలో ఉత్సాహంగా 'రెగ్‌మేట్స్ 2025'

- నూతన విద్యార్థులకు సాదర స్వాగతం




**హైదరాబాద్, నవంబర్ 12 (జనంసాక్షి) :** రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్, హోటల్ మేనేజ్‌మెంట్ నూతన విద్యార్థులను ఆహ్వానిస్తూ నాగారంలోని ల్యాండ్‌మార్క్ కన్వెన్షన్లో అత్యంత ఉత్సాహభరితంగా 'రెగ్‌మేట్స్ 2025' నిర్వహించారు. ఈ ఫ్రెషర్స్ పార్టీలో బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ, సీసీసీబీ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సంగీత, నృత్య ప్రదర్శనలు, ఐస్-బ్రేకింగ్ గేమ్స్, బీహెచ్ఎంసీటీ 3వ సెమిస్టర్ విద్యార్థి ధ్రువ్ శర్మ చేసిన బాటిల్ ఫ్లేరింగ్ షో ప్రేక్షకులను అలరించాయి. అనంతరం పదిహేనుకు పైగా వంటకాలతో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. చివరగా గులాబ్ జామున్, ఐస్ క్రీమ్ డెజర్ట్ కింద వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చడంలో స్పాట్ అవార్డులు ప్రత్యేకంగా నిలిచాయి. బెస్ట్ స్మైల్ కే లక్ష్మీ నరసింహ శ్రీనివాస (సీసీసీబీ), బెస్ట్ అట్టైర్ హిమ బిందు (సీసీసీబీ), బెస్ట్ హెయిర్ స్టైల్ నందిని (బీహెచ్ఎంసీటీ), నాటియెస్ట్ తనుష్ రాజ్ (బీసీటీసీఏ) అందుకున్నారు. అత్యంత ఆసక్తికరమైన మిస్టర్, మిస్ ఫ్రెషర్ ట్యాగ్‌లను అందుకున్న వారు బీహెచ్ఎంసీటీ విభాగానికి చెందిన వంశీ, మేఘనా, బీసీటీసీఏకు చెందిన అఖిల్, ప్రత్యూష, సీసీసీబీకు చెందిన సిద్ధార్థ, ఈక్షిత ఉన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పీ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెజెన్సీ కాలేజ్ ఇటీవల సాధించిన జాతీయ స్థాయి విజయాలను ప్రస్తావించారు. భవిష్యత్తులో హాస్పిటాలిటీ రంగంలో ప్రతిభ కనబర్చాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ వేడుక కేక్ కట్టింగ్, డిజె సెషన్, గ్రూప్ ఫోటోలతో ముగిసింది.

## కోర్టుకు హాజరు కాకపోవడంతో ప్రకటిత నేరస్తుడిగా నోటీసు జారీ

**కొడంగల్ ,నవంబర్ 12(జనంసాక్షి):** 2017వ సంవత్సరంలో ఓ కేసులో నేరస్తుడిగా ఉన్న కొడంగల్ పట్టణంలోని షా బజార్ కు చెందిన ఉట్కూర్ శ్రీనివాస్ పై కేసు నమోదు అయిందని కొడంగల్ ఎస్ఐ జీవి.సత్యనారాయణ తెలిపారు. కేసులో నేరస్తుడిగా ఉన్న ఉట్కూర్ శ్రీనివాస్ కోర్టులో హాజరు కాకుండా తప్పించుకొని తిరగడంతో కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి బీ.శ్రీరామ్ ప్రకటిత నేరస్తుడిగా పరిగణిస్తూ కోర్టులో హాజరు కావాలని నోటీసు జారీ చేశారని ఎస్ఐ తెలిపారు. నేరస్తుడిగా పరిగనించబడిన ఉట్కూర్ శ్రీనివాస్ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే కొడంగల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

## ఆర్టీసీ బస్ గ్రామ పంచాయతీ వద్దకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**చేవెళ్ల, నవంబరు 12 (జనంసాక్షి):** చేవెళ్ల ఆలూర్ గ్రామానికి వస్తున్న ఆర్టీసీ బస్సు గ్రామంలో కిలోమీటర్ దూరంగానే ప్రయాణికులను వదిలిపెడుతున్నారని దీంతో విద్యార్థులు, వృద్ధులు, గ్రామస్తులకు ఇబ్బందులు పడుతున్నారని ఆలూర్ గ్రామసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం చేవెళ్ల ఆర్టీసీ బస్ కంట్రోలర్ ను ఆలూర్ గ్రామస్తులు కలిసి వినతి ప్రతం అందించారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ...వికారాబాద్ బస్ ఢీపో బస్సు ఆలూర్ గ్రామానికి వస్తుందన్నారు. అయితే బస్సు గ్రామ పంచాయతీ వరకు రాకుండా గ్రామం వెలుపలనే రోడ్డుపై ప్రయాణికులను వదిలివేయడంతో విద్యార్థులు, వృద్ధులు, ఇతరులు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ఆర్టీసీ బస్ గతంలో మాదిరిగానే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి తిరిగి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ మాజీ సర్పంచ్ అనంతరాములుగౌడ్, నాయకులు హైమద్, గ్రామస్తులు, విద్యార్థులు ఉన్నారు.




## క్షేత్ర విశిష్టత బుగ్గజాతర ప్రాధాన్యత ప్రజలకు తెల్పడానికే ఈ పాదయాత్ర

- ఇబ్రహీంపట్నం నుండి బుగ్గ జాతర వరకు పాదయాత్ర చేసిన ఇబ్రహీంపట్నం యువత



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 12(జనంసాక్షి):** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని కోరిన కోరికలు తక్షణమే తీర్చే కొంగు బంగారం దక్షిణ కాశీగా పిలవబడే శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనానికి ఇబ్రహీంపట్నం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దర్శించుకుని శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి శివాలయంలో ఆ పరమ శివునికి అభిషేక కార్యక్రమం జరిపిన ఇబ్రహీంపట్నం యువత. ఇబ్రహీంపట్నం నుండి బుగ్గ రామలింగేశ్వరస్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి 22 కిలోమీటర్ల మేర ఖాళీ నడకన వెళ్లి సుమారు మూడున్నర గంటలు ప్రయాణించి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపి దర్శనం చేసుకోవడం జరిగింది. ఊరూరా, అడుగడుగునా పలువురు నాయకులు సన్నిహితులు స్వాగతాలు పలకడం జరిగింది. ఆరుట్ల గ్రామ పొలిమేర ప్రాంతంలో గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ నాయకులు మాధగొని జంగయ్య గౌడ్ పలువురు గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ అనంగళ్ల యాదయ్య కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పాదయాత్ర భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ... తమ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం రామలింగేశ్వర స్వామి మహిమలు,జాతర విశిష్టత, సనాతన హిందూ ధర్మం గురించి దారి పొడవున ప్రజలకు తెలుపుతూ ముందుకు కదిలినట్లు తెలిపారు.ఈ పవిత్రమైన కార్తీకమాసంలో ఆ పరమశివుని భక్తిశ్రద్ధలతో నిత్యం దీపారాధన చేస్తూ ఆ బోళశంకరుని ఆశీస్సులు పొందాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ,రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరి జీవితం ఆనందమయంగా మారాలని సంకల్పం తీసుకున్న మిత్రులు ముత్యాల మహేందర్,సురమోని బాబు సాగర్, హనుమంతు సుదర్శన్,కాశమల్ల నర్సింగరావు,చెనమోని గోపాల్, పానుగంటి నరేందర్, పంది బుగ్గ రాములు, ముత్యాల సంతోష, మారోజు యాదగిరి చారి, చీమల కృష్ణ యాదవ్ పాదయాత్ర చేసినట్టు తెలిపారు.

## నేడు గిరి ప్రదక్షణ 25 కిలోమీటర్లు పాదయాత్ర.!!

- ముఖ్య అతిథిగా హాజరవుతున్న మాణిక్య ప్రభు సంస్థాన్ పీఠాధిపతి మహారాజ్.!!
- హిందూ జనశక్తి అనంతగిరి జిల్లా అధ్యక్షులు సారా జగన్



**నవాబుపేట్ నవంబర్ 12 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల కేంద్రంలోని శ్రీ మాణిక్య ప్రభు పీఠాధిపతి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ అనంతగిరి పద్మనాభ కొండల ఆధ్యాత్మికత హరియావరణం కాపాడాలంటే గిరి ప్రదక్షణ చేయడం వల్ల కొండలు దేవుడివే అని అవగాహన వస్తుందని శుక్రవారం ఉదయం 5: 30 నుండి ప్రారంభమవుతుందని మాణిక్య ప్రభు మారాజు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. భక్తుల నుండి భారీగా స్పందన హిందూ పురాణాలు, సాంప్రదాయాలలో గిరి ప్రదక్షిణకు గొప్ప ప్రాధాన్యం ఉంటుంది. గిరి ప్రదక్షిణం చేయడం వల్ల యాగాలు, హెూమాలు చేసిన పుణ్యఫలం గిరి ప్రదక్షిణ వల్ల లభిస్తుందని పండితులు చెబుతుంటారు. 25 కిలోమీటర్ల పాదయాత్ర తెలంగాణ ఊటీగా పిలువబడే అనంతగిరి హైదరాబాద్‌కు అత్యంత చేరువలో ఉంటుంది. ఈ కొండలలో అనంతపద్మనాభ స్వామి కొలువై ఉన్నారు. అశేషమైన భక్తుల కొంగు బంగారం శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఆలయం అనంతుని పేరుపైనే ఈ కొండలకు "అనంతగిరి" అనే పేరు వచ్చింది. అనంతపద్మనాభ స్వామి కొలువైన అనంతగిరి కొండల చుట్టూ తిరిగే ఈ గిరి ప్రదక్షిణం 25 కిలోమీటర్ల దూరం కొనసాగుతుంది. గిరి ప్రదక్షిణ ప్రారంభమైందిలా అనంతగిరి గిరి ప్రదక్షిణ ప్రారంభం కావడానికి ప్రధాన ఉద్దేశం గిరి ప్రదక్షిణం చేయడం ద్వారా లభించే అనంతుడి అనంతమైన కృపా కటాక్షాలు ఒకటైతే, అనంతగిరి కొండలు అనంతుడివే అని ప్రతిపాదించడం మరో ముఖ్య ఉద్దేశం. అనంతగిరి ఆధ్యాత్మికతను, ప్రకృతిని, పర్యావరణాన్ని కబ్జాల నుండి కాపాడటమే ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముఖ్య లక్ష్యం. నలుగురితో ప్రారంభమై వేలాదిగా ఈ అనంతగిరి గిరి ప్రదక్షిణం హిందూ జనశక్తి ఆధ్వర్యంలో 2019లో ప్రారంభించబడింది. అనంతగిరి పర్యావరణాన్ని కాపాడటం ఎలా అనే ఆలోచనలతో ఈ కార్యక్రమం రూపుదాల్చింది. కొండల ఆధ్యాత్మికత, పర్యావరణం కాపాడాలంటే గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కొండలు దేవుడివే అని అవగాహన పెరు గుతుందని, హాని తల పెట్టకుండా కాపాడాలని హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, అప్ప టి జిల్లా అధ్యక్షుడు సదా నంద్ రెడ్డి ఆలోచించారు. ఈ ఆలోచన ను మరో ఇద్దరు వ్యక్తులతో పంచుకొని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకుడు అంజిరెడ్డి, టి.డబ్ల్యూ.జే. జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలులతో కలిసి కార్యాచరణ రూపొందించారు. ముఖ్య అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ మహారాజ్కొండల చుట్టూ నిర్వహించే గిరి ప్రదక్షిణ కోసం 25 కిలోమీటర్ల మ్యాప్ సిద్ధం చేసి పాదయాత్ర కార్యాచరణ పూర్తిచేశారు. అనంతరం దీనికి ముఖ్య అతిథిగా స్థానిక మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాధిపతి మహారాజ్ను ఆహ్వానించారు. పాదయాత్రకు వచ్చే భక్తులకు ఆహ్వానం పలకడానికి ముందుగా గోధుమగూడా గ్రామస్థులతో చర్చించగా మంచి స్పందన లభించింది. దాంతో చుట్టుపక్కల పాదయాత్ర జరిగే గ్రామాల భక్తులను సంప్రదించి భోజనం, మంచినీరు తదితర సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ధాతల నుండి భారీ స్పందన ప్రారం భించిన రెండవ సంవత్సం౦ం నుంచే కార్యక్రమ ఏర్పాట్లు అన్నీ భక్తులు, ధాతల సహకారంతో స్వచ్ఛం దంగా జరుగుతున్నాయి. భక్తి, సేవా తత్వం కలగలిసి గిరి ప్రదక్షిణ మరింత వైభవంగా మారుతోంది. ఈసారి భారిగా భక్తులు వచ్చే అవకాశం అనంత గిరి ఓ గిరి ప్రదక్షిణకు ఈసారి కూడా భారిగా భక్తులు వచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. కాగా అనంతగిరి ఆలయ అధికారులు. ఈ పాదయాత్రను అధికారికంగా చేపట్టాలని నిర్వాహకులు, భక్తులు కోరుతున్నారని తెలిపారు.

## గంజాయి నిర్మూలనకు చేపట్టిన మానవహారాన్ని జయప్రదం చేయండి

**కుత్బుల్లాపూర్ నవంబర్ 12 (జనంసాక్షి) :** గంజాయి నిర్మూలన కోసం ఈ నెల 14వ తేదీన చేపట్టిన మానవహారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జగద్గిరిగుట్ట గంజాయి వ్యతిరేక కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం గంజాయి, మారక ద్రవ్యాల నిర్మూలన కమిటీ ఆధ్వర్యంలో జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ను కలిసి వారు చేపట్టనున్న కార్యక్రమాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అధికారులు, బస్తీ కమిటీలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అన్ని బస్తీలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 14వ తేదీన బాలల దినోత్సవం పురస్కరించుకుని గంజాయికి వ్యతిరేకంగా మానవహారాన్ని ఏర్పాటు చేసి గంజాయి వలన ఏర్పడి దుష్పరిణామాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేసే ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సహాయ కార్యదర్శి హరినాథ్, రాములు, కాంగ్రెస్ నాయకులు సాయి పంతుల, బిఆర్ఎస్ నాయకుడు సాజిద్, జనసేన నాయకులు



సతీష్, లెనిన్ నగర్ బస్తి కమిటీ నాయకులు సదానందం, సాయిలు, రాజు, రవీందర్, శ్రీనివాస్ నగర్ నాయకులు ఖయ్యూం, మైసమ్మ నగర్ బ్రహ్మానంద చారి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసి విద్యతో బంగారు భవిష్యత్తు

- జాతీయ ఆరోగ్య మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సంతోష్ కుమార్
- ఔషధ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎదిగాలి
- భాస్కర ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్ డే



**మొయినాబాద్, నవంబర్ 12 జనంసాక్షి :** ఫార్మసి విద్యలో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకొని ఔషధ రంగా అభివృద్ధి కోసం ఎదగాలని జాతీయ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అండాపూర్ చౌరస్తాలో గల భాస్కర ఫార్మసి కళాశాలలో ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఆ కళాశాల సెక్రటరీ జెవీ కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఆరోగ్య మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రపంచాలలో అయినా ఔషధ రంగానికి ఎంతో గుర్తింపు ఉందని అన్నారు అభివృద్ధి కోసం ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు ఎన్ ఎంకలాంటి వారని తెలిపారు ఫార్మసీ విద్యలో విద్యార్థులు నైపుణ్య విద్యుత్ తో పాటు పరిశోధనలు ఎంతో అవసరమని సూచించారు నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఔషధం అనే పదార్థం ఎంతో కీలకమైందని సూచించారు నూతన టెక్నాలజీ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నతమైన విద్యతోపాటు బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు భాస్కర ఫార్మసీ కళాశాలలో కళాశాల యజమాన్యం జెవీ కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఎంతో నైపుణ్యం ఉందని తెలిపారు ఎందుకు విద్యార్థులు ఎలాంటి సమస్యలకు లోను కాకుండా నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు కృషి చేసుకోవాలని సూచించారు హైదరాబాద్ ఫార్మా అబ్బు అని మెడికల్ టూరిజానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఫార్మాసిస్టులు వారి నైపుణ్యంతో ఎంతో ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందుపుచ్చు కోవచ్చునని పేర్కొన్నారు.అనంతరం ముఖ్య అతిథిని సన్మానించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంజయ్ భాస్కర ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ చందు భాష కిషోర్ సాయినాథ్ కిషోర్ బాబు శ్రీకాంత్ సుమలత తేజశ్రీ తాయాభి నాగమణి పర సామ్సన్ తదితరులు పాల్గొన్నారు..

# ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం రూ.43 వేల సాయం

**మూడు కూతుళ్ల మరణంతో అనాథలైన తండ్రికి మద్దతుగా ఆర్థిక భరోసా**



**మొయినాబాద్ మున్సిపాలిటీ, నవంబర్ 12 జనంసాక్షి :** చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు కుమార్తెలను కోల్పోయి అనాథలా మిగిలిన ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి మొయినాబాద్ మండల గౌడ సంఘం రూ.43 వేల ఆర్థిక సాయం అందజేసింది. గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్ధంతి నరసింహా గౌడ్, బసవపురం అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెర్కంపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య గౌడ్ నివాసానికి చేరుకున్న సంఘ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి ఈ మొత్తాన్ని అందజేశారు. చిలుకూరు గ్రామ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ రూ.15 వేలు, ఎంకేపల్లి అధ్యక్షుడు రూ.10 వేలు, నక్కలపల్లి గౌడ సంఘం రూ.5 వేలు, చాకలి గూడెం నుంచి గౌడ కుల హక్కుల సమితి జాతీయ కార్యదర్శి రేనట్ల దర్శన్ గౌడ్ రూ.10 వేలు, సురంగల్ అశోక్ గౌడ్ రూ.2 వేలు, హిమాయత్ నగర్ రాజు గౌడ్ రూ.1 వేలు ఇచ్చి మొత్తం రూ.43 వేలను సమకూర్చారు. నవంబర్ 3న హైదరాబాద్‌కు తిరిగి వెళ్తుండగా ఆర్టీసీ బస్సు-కంకర లారీ ఢీకొనడంలో తనూష్, సాయి ప్రియ, నందిని అక్కచెల్లెళ్లు మరణించగా డ్రైవర్‌గా పనిచేసే ఎల్లయ్య గౌడ్ ఒక్కసారిగా అన్నీ కోల్పోయారు. ప్రభుత్వం నుంచి రూ.21 లక్షల నష్టపరిహారం రాగా సమాజం నుంచి వచ్చిన ఈ సాయం భావోద్వేగ బలాన్ని ఇస్తుందని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఎదుర్కొంటున్నట్టు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుంది

**జిల్లా దిశ కమిటీ సభ్యుడు అంబోజీ శ్రీనివాస్ యాదవ్**

**మహేశ్వరం,నవంబర్12(జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తుందని జిల్లా దిశ కమిటీ సభ్యుడు అంబోజీ శ్రీనివాస్ అన్నారు.పీఎం శ్రీ పథకం ద్వారా రంగారెడ్డి జిల్లాలోని 41 పాఠశాలకు కేటాయించిన నిధుల గురించి బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ డిఆర్డిఏ సుభాషిణి, ఏడిడీఈవో పూర్ణచంద్రరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులను కేటాయిస్తుందన్నారు.



## శివరాంపల్లి బీసీ హాస్టల్ ఖాళీ చర్యకు వ్యతిరేకంగా నిరసన

**రాజేంద్రనగర్,నవంబర్12(జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా శివరాంపల్లిలోని ప్రభుత్వ బీసి బాలుర వసతి గృహాన్ని విద్యా సంవత్సరమధ్యలో ముందస్తు సమాచారం లేకుండా ఖాళీ చేయించే ప్రయత్నాన్ని స్థానిక బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. ఈ చర్యను అసెంబ్లీ కన్వీనర్ కే. మల్లేశ్ యాదవ్, రాజేంద్రనగర్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, జిల్లా భాజపా ఓబీసీ మోర్చా కార్యదర్శి హరికిషన్, ప్రధాన కార్యదర్శి ఎస్. రాజశేఖర్ రెడ్డి, విజయ్ యాదవ్ తదితరులు తీవ్రంగా ఖండించారు. వారు ప్రభుత్వాన్ని వెంటనే ఈ అన్యాయ నిర్ణయాన్ని నిలిపివేయాలని, హాస్టల్‌లో అవసరమైన మరమ్మతులు సదుపాయాల అభివృద్ధి తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.జడ్పిఎచ్ఎస్ శివరాంపల్లి పాఠశాల ఉత్తమ విద్యాసంస్థగా పేరుపొందిందని, హాస్టల్ మూసివేత వల్ల పేద విద్యార్థులు మంచి విద్యా అవకాశాన్ని కోల్పోతారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

## బోడుప్పల్ అభివృద్ధి పథంలో మరో ముందడుగు

**డ్రైనేజీ పనుల శంకుస్థాపన చేసిన - మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులకు రూ.1 కోటి నిధులు కేటాయించి చేపట్టిన పనులకు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ శంకుస్థాపన చేశారు.రాఘవేంద్ర హోటల్ నుండి ఎంఎల్ఆర్ కాలనీ రోడ్ నం.1 వరకు సాగనున్న ఈ పనులు పూర్తి అయ్యిన తర్వాత స్థానికులకు వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తీరనుంది. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సుమన్ నాయక్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కోఆప్షన్ బ్రహ్మన్న గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ గౌడ్, యాదయ్య, మున్సిపల్ ఇంజనీర్ ఏఈ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ, బోడుప్పల్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, డ్రైనేజీ, రహదారి, వీధివెలుగులు వంటి పనులు వేగంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా ప్రతి ప్రాంతంలో అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు

# పరిశుభ్రమైన హయత్ నగర్‌గా మార్చాలి

**కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, నవంబర్ 12 (జనం సాక్షి) :** హయత్‌నగర్ వార్డు కార్యాలయం లో డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, శానిటేషన్, రాంకీ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో శానిటేషన్ విభాగం పట్ల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు అధికమవుతున్నాయని వారు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడం, రాంకీ సిబ్బంది డంపింగ్ యార్డుల వద్ద చెత్తను సమయానికి తొలగించకపోవడం వలన డివిజన్‌లోని పలు కాలనీల్లో చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ లోని ప్రతి వీధి, కాలనీ పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చెత్త సేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరును కఠినంగా పర్యవేక్షించి, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలనివారు అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారం తో పరిశుభ్రమైన హయత్‌నగర్‌గా మారేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని వారు తెలిపారు. పరిశుభ్రత విషయంలో ఎటువంటి లోపం లేకుండా రాంకీ సిబ్బంది, శానిటేషన్ విభాగం సమన్వయం తో పని చేయాలని వారు సూచించారు. ఈ సమావేశం లో శానిటేషన్ డి ఈ నీలిమ, ఎస్ ఎస్ చంద్ర శేఖర్, జవాన్ రాంచందర్, సూపెర్వైసోర్లు మధు, నగేష్, రాజ్ కుమార్, మల్లేష్, శ్రవణ్, రాంకీ సూపెర్వైసోర్లు రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో సృజన సాహిత్యకు ఘన సన్మానం

- ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ముందుకు
- వేతనాలు, కెరీర్ ప్రమోషన్లపై హామీ
- సంఘ నాయకులు శాలువలతో సత్కారం
- మండల అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ



**మోమిన్ పేట, నవంబర్ 12 (జనం సాక్షి) :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన సృజన సాహిత్యను మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సృజన సాహిత్య మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో ఎదుర్కొంటున్న ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరగతిలో పరిష్కరించి ఈ సిబ్బందికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు సక్రమంగా రాకపోవడం, కెరీర్ ప్రమోషన్లు ఆలస్యం కావడం వంటి సమస్యలు తీవ్రమైనవని, త్వరలోపై అధికారులతో చర్చించి వీటిని స్థిరపరుస్తామని తెలిపారు. మండలంలోని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల సహకారం కీలకమని, వారి సమస్యల పరిష్కారం తమ ప్రాధాన్యత అవుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ప్రెసిడెంట్ సోమారపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ అడివి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూర్యపేట పోచయ్య, కోశాధికారి హనుమంతు, చంద్రశేఖర్, నాగేందర్, జగన్నాథం, బుచ్చయ్య, దేవదాస్, అశోక్, చందర్, లక్ష్మయ్యమల్లేశం, విజయందర్, నర్సింహులు, ఏపీఓ శంకర్ గౌడ్, ఎంపీడీవో యాదగిరి, టీఏ లు భగవాన్, ఎల్లయ్య, గంగయ్య, వెంకటేష్, ఈఎస్సీ వికాస్ మొదలైనవారు పాల్గొన్నారు. సంఘ నాయకులు శాలువలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు సమర్పించి స్వాగతించారు.

### వరద నీటి కాలువ నిర్మాణానికి లెవెల్స్

## మార్గ పరిశీలన చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, నవంబర్ 12 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్ట్ కాలనీలో వరద నీటి పైప్ లైన్ నిర్మాణ పనుల కోసం లెవెల్స్ మరియు మార్గాన్ని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వర్షా కాలంలో కాలనీలో నీటి ముంపు సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం వరద నీటి కాలువ నిర్మాణాన్ని ప్రాధాన్యతతో ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పనులు సకాలంలో నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని వారు సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కాలనీలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రమేష్ బాబు, డి ఈ దామోదర్, ఏ ఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ



అధ్యక్షులు శ్రీనివాస్, సుభద్ర కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సన్నిదిలో వర్త్య విఠల్ నాయక్ దంపతులు

**భక్తిశ్రద్ధలతో కోటి వత్తుల దీపోత్సవం.**

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్**

తాండూరు నవంబర్ 12(జనంసాక్షి)శ్రీశైలంలో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో వర్త్య కిష్టమ్మ విఠల్ నాయక్ దంపతులు స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ మల్లికార్జున స్వామివారి కి ప్రత్యేక అభిషేకం నిర్వహించి శ్రీభ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన చేయించారు.కార్తిక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎల్ ,ఎఫ్ ,ఎల్ హెచ్ ,ఎం కోకట్ ప్రధానోపాధ్యాయురాలు వర్త్యకిష్టమ్మ విఠల్ నాయక్)దంపతులు కోటి వత్తులతో దీపాలను వెలిగించి భక్తి చాటుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ కార్తీక మాసంలో మల్లన్న దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. అదేవిధంగా కోటివత్తుల దీపాలు వెలిగించడం జరిగిందని తెలిపారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై నిరంతరం ఉండాలని



వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులు కేతావత్ రుక్కిబాయి , రాజు, కుమారి మీనాక్షి బాయ్ తదితరులు ఉన్నారు.

## అదృశ్యమైన వృద్ధుని ఆస్తిపంజరం లభ్యం

**మర్పల్లి నవంబర్ 12 (జనంసాక్షి) :** అదృశ్యమైన వృద్ధుని ఆస్తిపంజరం లభ్యమైన సంఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బూచన్ పల్లి గ్రామానికి చెందిన చాపల లక్ష్మయ్య (80) గత నెల 21 న ఉదయం ఇంట్లో నుండి బయటికి వెళ్ళాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు మరుసటి రోజు 22 తారీకున మర్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బుధవారం ఉదయం గ్రామానికి చెందిన కొనింటి పూలమ్మ తన పొలంలో కంది పంటకు మందు పిచికారీ చేయడానికి పొలానికి వెళ్ళింది. అక్కడ పొలం వద్ద ఒక కాలువలో మనిషి ఎముకలు కనిపించడంతో చాపల లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. వారు వచ్చి చూడగా అక్కడ ఉన్న చెప్పులు, దుస్తువులు, చేతి కర్ర గమనించి లక్ష్మయ్యగా గుర్తించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి ఆ ఎముకలను మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్ల పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గొట్టిగ మహిపాల్ రెడ్డి 15వ వర్ధంతి

**నివాళులు అర్పించిన మాజీ మంత్రి సబితారెడ్డి**



**తాండూరు నవంబర్ 12(జనంసాక్షి):** స్వర్గీయ గొట్టిగ మహిపాల్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి సబితారెడ్డి నివాళులు అర్పించారు.అదేవిధంగా ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తాండూరు సిటీకేబుల్ ఎండీ నర్సింహారెడ్డి(బాబు) పూలువేసి స్మరించుకున్నారు. బుధవారం తాండూరు మండలం కోట్ బాసు పల్లి లోని స్మృతివనంలో తల్లిదండ్రుల సమాధి వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి, సోదరి సద్గుణ రెడ్డిలు హాజరై తండ్రి మహిపాల్ రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు. తల్లి వెంకటమ్మ సమాధి వద్ద నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు కిష్టప్ప, నాగప్ప, నాయకులు గోట్టుగ రాజశేఖర్ రెడ్డి, రవి, శశిధర్, వివి రెడ్డి, సిహెచ్ అశోక్, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడి మరణానికి

## మంత్రి శ్రీహరి సంతాపం

**మాగనూర్ నవంబర్ 12 (జనం సాక్షి)**

మాగనూర్ మండలం నేరెడ్గం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్ రెడ్డి మృతి చెందడంతో బుధవారం రాష్ట్ర మత్స్య పాడి పరిశ్రమ, క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పార్థివ దేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లా రెడ్డి , మాజి యంపిటిసి మౌలాలి తదితరులు ఉన్నారు.

## అదనపు కొనుగోలు కేంద్రాలకు స్థల పరిశీలన

**మాగనూర్ నవంబర్ 12 (జనం సాక్షి) :** మాగనూరు మండలంలో వరి ధాన్యం అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్ ఆదేశాలతో మండల అధికారులు బుధవారం స్థలాలను పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు మంగళవారం మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు అదనపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల విజ్ఞప్తి చేశారు. రైతుల వినతిని మన్నించి మాగనూరు,కృష్ణా మండలం లోని అన్ని వరి కొనుగోలు కేంద్రాలకు సబ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని మాగనూర్ తహశీల్దార్, వ్యవసాయ అధికారిలను ఆదేశించారు. దాంతో అధికారులు స్థలం వెరిఫికేషన్‌కి పంపించి చర్యలు చేపట్టారు. రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ సబ్ సెంటర్‌లు ఏర్పాటు కు కృషి చేసినందుకు మాగనూర్ మండల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి అవకాశాలు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 12 (జనం సాక్షి)**

క్రైస్తవ మైనారిటీ యువతకు సోలార్ పానెల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్,టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని గద్వాల,ఐజ మున్సిపాలిటీలలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఆసక్తి గల దరఖాస్తు దారులు తమ దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలతో ఈ నెల 15వ తేదీ లోపు సమర్పించవలసిందిగా సూచించారు. దరఖాస్తుదారులు క్రైస్తవ,రోమన్ క్యాథలిక్,ఆంగ్లో-ఇండియన్ మతానికి చెందిన బిసి-సి సర్టిఫికేట్ కలిగినవారై ఉండాలి. వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు, మున్సిపాలిటీ పరిధిలో రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆధార్ కార్డు తప్పనిసరి, ఎంపిక చేసిన కోర్సు ప్రకారం కనీస విద్యార్హత కలిగి ఉండాలి. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్ 7013032567 ను సంప్రదిం చవచ్చు లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, ఐ డి ఓ సి కాంప్లెక్స్, రూమ్ నం. ఎఫ్ 8 నందు ఆఫీస్ పని వేళల్లో సంప్రదించవలసిందిగా ఆమె సూచించారు.

## ఢిల్లీ పేలుడుకు కారణమైన వారిని ఉరితీయాలి

**బిజెవైయం ల జిల్లా కార్యదర్శి మంజునాథ్**

**మక్తల్, నవంబర్ 12 (జనంసాక్షి)**

ఢిల్లీలో ఎర్రకోటకు సమీపంలో కారు పేలుడుకు పాల్పడి అమాయక ప్రజల ప్రాణాలు తీసిన వారిని గుర్తించి వెంటనే ఉరి తీయాలని బిజెవైయం జిల్లా కార్యదర్శి ఆర్. మంజునాథ్ ఒక ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి దుశ్చర్యలకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.



## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**సీఐ రామ్ లాల్**



**మక్తల్, నవంబర్ 12 (జనంసాక్షి)**

నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదే శాల మేరకు జిల్లాలోని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్‌లాల్ ఆధ్వర్యంలో బుధవారం ఆటో, జీప్, బొలెరో, ఇతర ట్రాన్స్‌పోర్ట్ వాహ న డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామ్‌లాల్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వాహనాలు వాటి కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్య చర్యలు డ్రైవర్లకే కాకుండా ప్రయాణికులకు కూడా ప్రాణహానికరమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, వాహనాల సరైన మెయిం టెనెన్స్ చేయాలని, ఓవర్‌లోడ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలాగే మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా వాహ నాలలో కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తక్షణమే వాహనాలను సీజ్ చేయడమో, వారి లైసెన్స్‌లను రద్దు చేయడమో జరుగుతుందని సీఐ డ్రైవర్లను హెచ్చరించారు. అలాగే ప్రజలు కూడా తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచు కుని ఓవర్‌లోడ్ వాహనాల్లో ప్రయాణించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డ్రైవర్ల సంఘ ప్రతినిధులు, పలువురు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.